పగటి వలె వెలుగు పొందుటకు!
బెంగాల్ లాంపులవారి ఫ్లూరసెంట్ ట్యూబులు
జి. వి. సుబ్బరామ్ & కంపెనీ

ఉదయం

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

శనివారం
సంచిక తారీఖు
28—4—1973
THE ANDHRAPATRIKA
Regd. H / VJ. NO. 49

సంపుటం 62
సంచిక : 27
పుటలు : 4
వెల : 25 పైసలు

సాధన శుక్రసంజీవిని

బలహీన వర్గాలను కొల్లగొట్టడంపై రాష్ట్రాలకు బ్రహ్మానందరెడ్డి హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 : [illegible] ఎన్నికల ఖర్చు [illegible] ప్రధాన కారణం [illegible] ప్రధాన ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రులకు సూచించారు.

[illegible] ఏప్రిల్ 27 న జరిగిన [illegible] ఎన్నికల ఖర్చు [illegible] ఎన్నికల ఖర్చు [illegible] ఎన్నికల ఖర్చు

గ్రంథసమీక్ష

విరసం ఆరోపణలకు సమాధానం

రచన : జ్వాలాముఖి—నిఖిలేశ్వర్, 72 పుటలు, వెల రు 2 —.

ప్రతులకు : (1) నిఖిలేశ్వర్, 46, విద్యానగర్ కాలనీ, హైదరాబాద్ 500044.
(2) నటరాజ పబ్లికేషన్స్, ఏబీరోడ్, విజయవాడ—2.

'ప్రజలారా ! ఐక్యంకండు అనే మీలో ఐక్యత ఉందా ?' అని ఒక సాహిత్య సంస్థను ప్రజలే ప్రశ్నించే గడికి వచ్చేస్తే ఇక సాహిత్య సంఘానికి, మామూలు రాజకీయ పార్టీకి తేడా ఏముంది ? సిద్ధాంతాలకేం ఎవరికైనా ఉంటాయి. విరసం ఏర్పడి ఐదేళ్లు దాటుతున్నా తమ సిద్ధాంతాల మీద తమకే ఏకాభిప్రాయం కుదరక పోవడం క్షమించదగ్గ విషయం కాదు. ప్రతిపక్షం బలంగా ఉన్నప్పుడు కూడా ఏకీలో వీరు ఇలా కీచులాడుకుంటూ, వీరేదో ప్రగతి సాధిస్తారని ఎదురుచూచే వాళ్లని వెర్రివాళ్లను చేయటం మంచిదికాదు.

సంఘటిత కృషికి సిద్ధమైన వారిలో వ్యక్తిగత అభిప్రాయభేదాలు పొడసూపరాదు. పొడసూపినప్పుడు ఆ సంఘ నాయకులు అరుపులో పెట్టాలి. నాయకులలో ఆ అదుపు లేనప్పుడు ఇంతకూ అంతకూ వక్రికలకెక్కి సంఘం అభాసుపాలవుతుంది. ఇప్పుడు విరసంలో జరిగిందదే !

విరసం సభ్యుల్లో ప్రముఖులైన జ్వాలాముఖి, నిఖిలేశ్వర్ గార్లమీద ఆ సంఘ నాయకులు ఆరోపణలు చేయడంలో ఆగక, వాటిని పత్రికల దాకా తీసుకు వెళ్లడంలో— వారికి సమాధానం ఇవ్వక పోరిద్దరికీ తప్పిందికాదు. వారి ఆరోపణలకు సమాధానంగా సంఘాన్నీ, సంఘ నాయకుల గుట్టులనూ బయటపెట్టటమే ఈ గ్రంథాన్ని ప్రచురించాలు. 'విరసంలో విచ్ఛిన్న కులకుట్రలకు భస్మం చేయండి. జన పథంలో సాంస్కృతిక విప్లవాన్ని తీర్చిదిద్దండి, అన్న రెండు వాక్యాలు ముఖపత్రం మీద పెద్ద అక్షరాలలో ముద్రింపబడి ఉన్నాయి. ఆదిమంచి సంఘ సభ్యులు చేస్తూ వస్తున్న అవక తవకలూ, వారి ఆరోపణలకు సమాధానాలు, విరసం భవిష్యత్తుకు సూచనలూ మొదలైన విషయాలు ఇందు వివరంగా వివేదింపబడి ఉన్నాయి.

"ఇప్పుడున్న వైరుధ్యాన్ని 'శత్రువైరుధ్యాలు'గా 'కొందరు' విశ్వసిస్తున్నా, మేము మాత్రం వాటిని 'మిత్ర వైరుధ్యాలు'గా భావిస్తున్నాము. ఈ నాడు ఎంతగా ఘర్షిస్తున్నా, రేపు తప్పనిసరిగా ఐక్యమవుతామనే చిత్తశుద్ధితో భావిస్తున్నాం." అంటున్నారీ మిత్రద్వయం. వీరు ఐక్యమై, సజోద్యమైక్యత సాధించి ప్రగతి మార్గంలో ప్రయాణించి ప్రయాణం చేయుంచగలరని ఆశిద్దాం.

—మూతలపాటి గంగాధర.

సాధన రహస్యము

రచయిత : పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ అనుభవానందస్వాములవారు. క్రమపు 51 + 335 + 39 పుటలు. వెల 4 రూ. ప్రకాశకులు—అనుభవానంద గ్రంథమాల, బాపట్ల, (గుంటూరుజిల్లా) భీమునిపట్నం (విశాఖజిల్లా).

శ్రీ అనుభవానంద స్వాములవారు బాపట్ల లోనూ, భీమునిపట్నంలోనూ ఆశ్రమాలను స్థాపించి తమ్మూలంగా ఆధ్యాత్మిక విద్యను ప్రచారం చేశారు. వారు తపస్యాసంలో తృప్తి పడకుండా సర్వసిద్ధాంత సారభూత మయిన గ్రంథాలను రచించి ప్రఖ్యాతిని పొందారు. శ్రీవారు కొత్తపల్లి తో 1945లోనే 'సాధన రహస్య' మనే గ్రంథాన్ని ప్రకటించారు.

మొదటి గ్రంథాలకంటె ఇందులో ప్రత్యేకత ఉన్నది. ఇదివరకు ఏరి రచనలు సులభగ్రాంధిక భాషలోనే వెలువడినవి. ఇది సర్వజన గ్రాహ్యమైన వ్యావహారిక భాషలో రచింపబడింది. ఆధ్యాత్మిక విషయాలు వ్యావహారిక భాషలో ఉంటేనే అందరికీ సులభంగా అర్థం కాగలదని శ్రీ స్వామివారి అభిప్రాయం. బహుశా రాబోయే తరాలకు కువార్తె ఇందిరాదేవికి లేఖల మూలంగా ప్రపంచ చరిత్రను వెలిపెట్టినట్లుగా, శ్రీ అనుభవానందులు సోదరి మాలాబాకి లేఖ రూపంగా పెద్ద ఆధ్యాత్మిక విషయాలను తెలియ జేశారనుకోవాలి. ఇది తొలుత 1952లో వెలువడింది. 1968 వరకూ వెలువడిన ఆరు మార్పులను శ్రీ స్వామివారే వెలువరించారు. 1974లో వెలువడిన ఆరవ ముద్రణాన్ని ఆరవన కృష్ణరావు మాతాజీ త్యాగిరాందపురిజీ ప్రచురించారు.

ముప్పయ్యారు లేఖల రూపంలో ఉన్న ఈ గ్రంథంలో మొదటి నాల్గింటిలోనూ పరంగా యోగార్థం, తత్త్వవిచారం, స్త్రీ అర్హత, కర్మయోగం అనే విషయాలు వివరించబడినవి. అయిదు నుంచి పదిహేనో ఉత్తరం వరకూ రాజయోగానికి సంబంధించిన అష్టాంగయోగాలకూ గల బంధాలు, యమ, నియమ, ఆసనం, ప్రాణాయామం, ప్రత్యాహారం, ధారణ, ధ్యానం, సమాధి, ఆత్మ స్వాధ్యాయాదికం, అనుభవములు ఉన్నవి. తర్వాత నాలుగింటిలో భక్తియోగం, తర్వాతి ఆరింటిలో జ్ఞానయోగం, తర్వాతి ఏడింటిలో సాధన చతుష్టయం, చివరి ఆరవదంలో చివరి మాటగా సారాంశం తెలుపబడినవి.

సులభమైన పద్ధతిలో ఈ లేఖల సాధన రహస్యాలు వివరించే గ్రంథం తెలుగులో మరో గ్రంథం—అందులోనూ జాబులరూపంలో ఉన్నది కానరాదు. ఇది ఇంతవరకూ ఆరుసార్లు అయి పొందడమే దీని ప్రసిద్ధికీ, ప్రజాదరణ పొందడానికీ ప్రబల నిదర్శనం, ఇది ఈనాటికే వివిధ పత్రికల యొక్కయు, సుప్రసిద్ధ విద్వాంసుల యొక్కయు ప్రశంసని పొంది ఉన్నది.

ఆధ్యాత్మిక విషయాలను సులభంగానూ, సంగ్రహంగానూ తెలుసుకొనగోరే వారికి ఇది తప్పక చదవవలసిన గ్రంథం. వెల కూడా అందరికీ అందుబాటులోనే ఉన్నది.

— "ఆంగీరస"



"పాగల్ రాజా బిల్డింగు" ఆంధ్రా వైద్యకళాశాల కొరకు ప్రప్రథమంగా నిర్మించిన భవనం.

స్వర్ణోత్సవం జరుపుకుంటున్న

ఆంధ్రా మెడికల్ కాలేజీ

నేడు స్వర్ణోత్సవాన్ని వైభవంగా జరుపు కుంటున్న విశాఖపట్నంలోని ఆంధ్రామెడికల్ కాలేజీకి భారతదేశంలోని అగ్రశ్రేణి వైద్య కళాశాలలో ఒకటిగా మన్నికనే ఘనత, చరిత్రవుంది. నిజానికి ఈ సంస్థ స్థాపన 1905 లోనే జరిగింది. అయితే అప్పుడు ఈ సంస్థ "మెడికల్ స్కూలు" స్థాయిలో ప్రారంభించబడింది. అప్పుడు ఈ వైద్య పాఠశాలలో శిక్షణ పొందిన వారికి సర్టిఫికేటు మాత్రమే ఇచ్చేవారు.

ఈవిధంగా 1905 లో వైద్య పాఠశాలగా స్థాపించిన ఈ సంస్థ 1923లో వైద్య కళాశాల స్థాయిని అందుకుంది. 1923 లో అప్పుడు ఉమ్మడి మద్రాసు రాష్ట్రముఖ్యమంత్రిగా ఉన్న దివాన్‌బహదూర్ రాజా సానుగంటి రాజారామరాయంగారు ఈ వైద్య కళాశాలకి ప్రారంభోత్సవం గావించారు. ఈ సంస్థ కళాశాల స్థాయికి చేరుకున్నాక దానికోసం ప్రప్రథమంగా కళాశాల భవననిర్మాణానికి సహాయ పడిన ఘనత శ్రీ: శ: గొడే చిట్టి జానకమ్మగజపతిరావు (పానగల్ రాజావారు)కి దక్కింది. ఆమె అందజేసిన సహాయంతో నిర్మించిన కళాశాల భవనం నేటికీ విశాఖ సముద్రకొస్తాకి ఎదురుగా ఎత్తయిన ప్రదేశంలో హుందాగా నిలిచివుంది. ఈ భవన నిర్మాణం తరువాత 1927 "ప్రిక్లినికల్ బిల్డింగు", తరువాత దుపరిపాలుగా 1929, 1932, 1956, 1961 లోనూ ఈ వైద్య కళాశాల విస్తరణకు అవసరం అయిన అనేక భవనాలు నిర్మించడం జరిగింది.

కళాశాల అభివృద్ధి చరిత్రలో శ్రీ: డా. సర్వేపల్లి రాధాకృష్ణ విశిష్టపాత్రని ఇక్కడ ప్రస్తావించ వలసి వుంది. శ్రీ రాధాకృష్ణ ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా వున్న కాలంలో ఈ కళాశాలకి కావలసిన భవనాల నిర్మాణానికి రూ. 12 లక్షల సహాయాన్ని అందచేశారు. అప్పుడు ఈ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆంగ్లేయుడు మేజర్, బి. యడ్బ్ల్యు.ఎడ్‌డన్ (EBDEN) వుండేవారు. ఈ భవనాల నక్షలను నిర్మించకపోతే ఈ సంస్థని కళాశాలగా గుర్తించమని బోర్డు మెడికల్ కన్సల్టెంట్సువారు లభ్యంకరంగా చెప్పిన పరిస్థితులలో శ్రీ రాధాకృష్ణ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ విధంగా ఈ కళాశాల చరిత్రలో డా: రాధాకృష్ణ చిరస్మరణీయులు అయారు.

1942 లో "ఎమ్. డి." (జనరల్ మెడిసిన్), 1944 లో ఎమ్. ఎస్" (జనరల్ సర్జరీ) డిగ్రీలు చేయబడ్డాయి. "పి.హెచ్. డి." పట్టాకి కావలసిన థీసిస్ తరగతులు నిర్వహించే "ఫిజియాలజీ డిపార్టుమెంటుకి"1965 విశ్వవిద్యాలయం గుర్తింపు ఇచ్చింది. తరువాత పేథాలజీ, మెడిసిన్, బయోకెమిస్ట్రీ, మైక్రో బయాలజీ శాఖలు కూడా స్థాపించబడినాయి. ప్రస్తుతం ఆంధ్రామెడికల్ కళాశాలలో 14 డిగ్రీ తరగతులు, 10 డిప్లమా తరగతులు 3 అగ్రిలరీ తరగతులూ నిర్వహిస్తున్నారు. 1925 లో 32 మంది విద్యార్థులతో ప్రారంభం అయిన ఈ కళాశాల నేడు సుమారు 1300 మంది విద్యార్థులను కలిగివుంది. కళాశాల ప్రథమప్రిన్సిపాల్ కేప్టెన్ సి. జె. ఏండరన్‌సన్ (ANDERSON) కార్యాలయంలో ప్రప్రథమ హెడ్‌క్లార్కుగా శ్రీ వెలిదండ శ్రీనివాసరావు వుండేవారు. శ్రీ శ్రీనివాసరావు కళాశాల నిర్వహణ వ్యవహారాలలో నిష్ణాతులుగా వుండేవారని వినికిడి.

ఈ కళాశాల మొదటిలో "వైజాగ పటేల్స్ మెడికల్ కాలేజీ"అనే పేరులో వ్యవహరించబడేది, కాని 1935 తరువాత అప్పుడు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా వుంటున్న శ్రీ సి. ఆర్. రెడ్డి కృషివలన "వైజాగపటేల్స్"అనే పేరు తొలగించి "ఆంధ్రా మెడికల్ కాలేజి"అనే నామకరణం చేయడం జరిగింది.

ప్రస్తుతం ఈ కళాశాలలో వివిధ విభాగాలలోనూ మొత్తం 49 మంది ప్రొఫెసర్లు, 125 మంది అసిస్టెంటు ప్రొఫెసర్లు వున్నారు. కళాశాల ప్రస్తుత ప్రిన్సిపాల్ డా. ఎస్.సూర్యనారాయణగారు, కళాశాలస్వర్ణోత్సవంనేడు (ఏప్రిల్ 28) ముఖ్యమంత్రి శ్రీ జంగా వెంగళరావు గారి సమక్షంలో జరుపు కుంటోంది.

(ఆంధ్రపత్రిక విలేకరి)

చిత్ర విచిత్రం

మంచిమనిషి రామన్ యికలేడు !

సినిమా ఒక్కదానిలో తప్పంయీ ఒక ప్రత్యేక ఒకదానిని ఆలవర్చు కొన్న కారణంగా, పాఠకులు ఆసక్తిలో గదిదేవాళ్ళు రామన్ రాతలను.

రెండున్నర దశాబ్దాల నుంచి తెలుగు చిత్ర సరిశ్రమకు కావలసిన పాత్రతేయుడుగా వుంటూ, నిజాన్ని నిర్భయంగా వ్రాస్తూ, అందరినీ కన్నించగలిగిన స్నేహశీలిరామన్ ఇకలేడు. ఇరవై రెండు సాయంత్రం రామన్ ఆత్మను పరమాత్ముడు తనలో చేర్చుకొన్నాడు.

స్వర్గీయ రామన్ వయస్సు 48 సంవత్సరాలు. ఈ నెల 16వ గుండెపోటువచ్చింది. ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పడం జరిగింది. ఏప్రిల్ 22వ మరణ ఘడియ వచ్చింది.

ఏప్రిల్ యిరవైమూడున రామన్ భవుడిక దేహాన్ని హైదరాబాదు నుంచి విమానం ద్వారా మదరాసుకు తీసుకొచ్చారు — కిషన్, శేషరావుగార్లు.

ఇరవై మీదు సాయంత్రం రామన్ దహనక్రియ జరిగింది. పరిశ్రమంతా తరలి వచ్చి, కన్నీరు కార్చింది.

ముఖ్యంగా "కళా వాచస్పతి" జగ్గయ్య, మహిజా ప్రకాశరావుగారు రామన్ మరణం కృంగతీసింది.

స్వర్గీయ రామన్ అనేవాడు—చిత్ర పరిశ్రమలో నాకున్న అప్పులు యిద్దరే. ఒకరు జగ్గయ్య, మరొకరు మహిజా ప్రకాశరావు.

తెలుగు సినిమా రంగం ఒక మంచి మనిషిని ఒక మంచి విమర్శకుడ్ని, ఒక మంచి మిత్రుడ్ని కోల్పోయింది.

నాకు నెలకొకతూరి అన్నం పెట్టడం రామన్‌కు అలవాటు. నా శ్రేయస్సును కాంక్షించిన నా గురువుకు యింతలోనే ఎంత అవాంతరం వస్తుందనుకోలేదు.

మిగతా విషయాలు వచ్చే వారం "పరామర్శనం చేద్దాం.

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు.

బాలకాండం
యామిజాల పద్మనాభస్వామి

22వ సర్గ

తతో రామో బలంప్రాప్త
ప్రహృష్టపదన శ్శుచిః
ప్రతిజ్ఞాగాథ తాశిష్యో
మహర్షేర్భావితాత్మనః 21

అలా విశ్వామిత్రుడనగా రాముడు రయుధుర్లో ఆవహించి శుచియై స్నేహాసక్తుడై అపరబ్రహ్మమైన ఆ విద్యలు గహించాడు.

విద్యాసముదితో రామ
స్తుతుభే భూరి దీప్తిమః
సహ్యసర్మ్మి రృగవాన్
శరదీవ దివాకరః 22

అనే పరాక్రమశాలి. దివ్య విద్యలు పొందూ వచ్చాయి. వాటి ప్రభావముతో రాముడు శరత్కాలమున భాస్కరుడు లాగ మరి శోభయమానుడయాడు.

గురుకార్యార్థి సర్వాతే
నియుక్తు కుశికాత్మజః
పూర్వమ్యాం రజనీం రామః
సుఖమ్యాం సుఖాంత్రయః 23
రమవాన విశ్వామిత్రుడు రామ లక్ష్మణులకు సుఖమైయున్న పెంపలవలనే ఆదారులు బోధించాడు.....
.....ముగ్గురూ ఆ రాత్రి సుఖమూ లీలగ సుఖంగా నిద్రించారు.

ఇంతవరకు దుర్గమాలు సత్పనాన్యాం
రుగ్రాణయనే సుబహులదోషిలాన్యాం
సుఖమిత సా విలవా విభావరీవ 24

నది ఒడ్డున హంస తూలికాతల్పాలు వసా యా? గడ్డి పరకు కున్నారు రామ లక్ష్మణులు. వన వాసానికి ఇది శిక్షణ. ప్రాథమిక పాటం గురువుగారు చేసేవో కథలు చెప్పుతుంటే అలా వింటూ దశరథ నందనులు ఆనందంగానే ఆ రాత్రి గడిపారు

ఇది 22వ సర్గ

(స శేషం)

కావలెను

ఆయిల్‌మిల్ కొరకు ఎక్స్‌పెల్లర్ (స్క్రైరర్) మరలను పిటర్లు కనీసం 10 సం. లు ఎక్స్‌పెల్లర్‌పైన పని చేసిన అనుభవము కలిగివుండవలెను. అనుభవజ్ఞులవారు ఈ క్రింది అడ్రస్‌కు రాసి ఉత్తరముద్వారా లేక స్వయంగా సంప్రదించండి. ఆనంద్ ఆయిల్ ఇండస్ట్రీస్, 13—13—5, చంద్రాయణగుట్ట, హైదరాబాద్.

ప్రకటన

ఇందువలన బంధువులకు తెలియజేయునది మేమునగా ఆనంతపురంజిల్లా హిందూపురం తాలూకా వనదోలు గ్రామంలో నివసించు పాతంద్రిగారి 2వ భార్య (పిన్నతల్లి) కుమ్మెపెట్టి లక్ష్మీదేవమ్మ మాకు గల చరస్థిరాస్తులను అన్యాక్రాంతము చేయ కలదు ఉన్నది. కాబట్టి పరస్త ఆస్తులను ఎవ్వరూ కొనదానాదీన విక్రయాదులకు పాల్పడకోలేదని నేను రూడి పరచుచున్నాను.

ముంటిపడుగు కాంతమ్మ.
w o ముంటిపడుగు శ్రీరామయ్య సెట్టి,
16/132 గాంధిజిబారు, అనంతపురం.

శ్రద్ధాంజలి

మాజీ శాసన సభ్యులు, న్యాయవాది ప్రముఖ టూరు కో ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు అధ్యక్షులు. శ్రీ ఆర్. రామసుబ్బారెడ్డి, 15—4—1975 తేదీన దివంగతులైనారు. పెద్దకర్మ 1—5—75 తేదీన (గురువారం) మా స్వగ్రామందు జరగును.

ఇట్లు,
ఆర్. వెంకట సుబ్బమ్మ భార్య)
కె.ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి అల్లుడు)
కె. సి. స్వర్ణాలక్ష్మి ఆర్. కృష్ణవేణి, (కుమార్తెలు)ఆర్.రామసుబ్బారెడ్డి, ఆర్. (పతాపరెడ్డి,ఆర్.చంద్రశేఖరరెడ్డి (పుత్రులు)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రింటింగ్, స్టేషనరీ మరియు స్టోర్స్ సర్వీజ్ (ప్రింటింగ్ వింగ్)
డైరెక్టరు కార్యాలయం,
కె. సి. పి, చంచల్‌గుడ, ఏ. పి.
హైదరాబాదు–500659.
టెండరు నోటీసు
నెం. పి./టెండరు 75—76/తే 9.4.75

1975—76 సంవత్సరమునకు దేటుర్లు, రబ్బరు స్టాంపులు తయారు చేసి సర్దుబాటు చేయుటకు సీలువేసిన టెండర్లు ప్రింటింగ్ స్టేషనరీ మరియు స్టోర్స్ సర్వీజ్(ప్రింటింగ్ వింగ్), ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు డైరెక్టరుచే కోరబడుచున్నవి. పిఐఎన్ ప్రభుత్వ ఖజానాలో "058 Stationery and Printing – (c) Other Press Receipts" అను ఖాతాకు రు. 1—50 లు చలాన రూపంలో చెల్లించి హైదరాబాదులోగాని లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బ్రాంచిలో గాని లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేక పిఐఎన్ ప్రభుత్వ ఖజానా / సబ్ ట్రజరీలోగాని చెల్లించవలెను.

టెండర్ ఫారంలో వైద్య, ఆరోగ్యశాఖ అదనపు డైరెక్టర్, ఎస్. డి. సుల్తాన్ బజార్, ఎ. పి. హైదరాబాద్ వారి కార్యాలయం నుండి 24—5—75 నుండి పొందవచ్చును.

అసిస్టెంట్ డైరెక్టర్ (జ. యు. డి.), ప్రధాన కుటుంబ నియంత్రణ బ్యూరో, ఎ. పి. హైదరాబాద్ వద్ద 27—5—75వ తేదీ ఉదయం 11.00 గంటలకు టెండరు తెరువబడును.

(సం) వి ఎస్ రామస్వామి,
9—4—1975
ఇన్—చార్జి డైరెక్టర్.

కావలెను

4/5 పిండ్ల అనుభవము గల ఆర్డర్లు కావలెను. మా అనుభవము వివరాలతో వ్రాయండి: NASA Industries, opp: Fever Hospital, Nallakunta, Hyderabad-500044.

శ్రీశైల దేవస్థానం
ట్రాన్స్‌పోర్టు, శ్రీశైలం
టెండరు నోటీసు

శ్రీశైల దేవస్థానము ట్రాన్స్‌పోర్టుకు రెండు పాత లారీ APQ 1724 (TM B 1961 మోడల్), మరియు APQ 2710 TMB 1961 మోడల్ పాత బస్సు బాడీ మరియు టెంజి, లేయాండ్ పాత సామానులు, 900 X 20, 8.25 X 20 స్పేర్ పాత టయిర్లు, ఖాళీ ఆయిల్ డ్రమ్స్ ఆయిలు టిన్నులు 15—5—75 తేదీ మధ్యాహ్నము 3—00 గంటలకు దేవస్థానము ట్రాన్స్‌పోర్టు ఆవరణములో ఇ. ఎ. రాశారు బహిరంగ వేలము నిర్వహింపబడును. పాటలో పాల్గొనువారు పాత సామానులకు గ్యారంటీ డిపాజిట్ రు. 100/—లు, పాత టయిర్లకు రు. 100/—లు, పాత లారీకి రు. 500లు బస్సు బాడీకి రూ. 500 లు వేలంపాటగా ధరావరుసును చెల్లించి పాటలో పాల్గొనవలయును. ఇతర వివరములకు శ్రీశైల దేవస్థానము ఆఫీసుకు స్వయం లేదా లెలియుకొన వచ్చును.

(సం) కె. వి. నరసింహమూర్తి,
బి. ఏ., ఎల్. ఎల్. బి.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
శ్రీశైల దేవస్థానం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
వైద్య, ఆరోగ్య శాఖల అదనపు డైరెక్టర్ (ఎఫ్. పి.)
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.
తేది 4—4—1975

నోటిఫికేషను

ఈ క్రింద తెలిపిన అనుభవజ్ఞులు మక్కికి, తయారుచేయ్యు నుంచిగాని లేక వారి ఏజంట్లు నుంచిగాని వైద్య ఆరోగ్యశాఖ అదనపు డైరెక్టర్, ఎఫ్.పి., సుల్తాన్‌బజార్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు—500001, సీలు వేసిన కొటేషన్లను 26—5—75వ తేదీ పాయంత్రం 5.00 గంటల వరకు తీసుకొనబడును.

చేతితో పనిచేయు యుటిరైన్ వక్సిన్ లేటెక్స్ (జ.ఎన్. జ.—1780—1973) ఈ విషయములో ఐ. ఎస్. ఐ. సీలు కలిగి యున్నటి దు మరియు ఆంధ్రప్రదేశ్‌నందు అమ్మకము తరువాత సర్వీసు కనుకలు కలిగియున్న కంపెనీ యొక్కయు సామర్థ్య ముఖ్యముగా తీసుకొనబడును.

నిబంధనలతోబాటు టెండర్ ఫారంలు వైద్య ఆరోగ్యశాఖ (ఎఫ్.పి.), అదనపు డైరెక్టర్, సుల్తాన్ బజార్, హైదరాబాద్—1 వారికి దరఖాస్తు చేసి పొందవచ్చును. అటువంటి దరఖాస్తులు రు. 10.50 (పది రూపాయల యాభై పైసలు మాత్రంలకు ప్రభుత్వ ఖజానా / బ్యాంక్ చలానాతో వసూలవలెను. టెండరు దరఖాస్తు పంపి చెల్లించేరు.10.50 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పేర "081 మిస్‌లేనియస్—నిధులు" అను ఖాతా క్రింద రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బ్రాంచిలోగాని లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేక పిఐఎన్ ప్రభుత్వ ఖజానా / సబ్ ట్రజరీలోగాని చెల్లించవలెను.

టెండర్ ఫారంలో వైద్య, ఆరోగ్యశాఖ అదనపు డైరెక్టర్, ఎస్. డి. సుల్తాన్ బజార్, ఎ. పి. హైదరాబాద్ వారి కార్యాలయం నుండి 24—5—75 నుండి పొందవచ్చును. టెండరు క్రింది సంతకందారులకు 30—4—1975 న తేదీన సా. 4 గంటలకు చేరవలెను. 30.4.1975 తేదీన సా. 4—30 గంటలకు టెండరు తెరువబడును.

(సం) వి ఎస్ రామస్వామి,
9—4—1975
ఇన్—చార్జి డైరెక్టర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము (అటవీ శాఖ)
సామిల్లు డివిజన్ - రాజమండ్రి.
మారుజాతి కలప వేలము

స్థలము	తేది, కాలము	సరుకు వివరము (పరిమాణము)
నడకుదురుంటు టింబరు డిపో రాజమండ్రి.	22—5—75 గం. 9—00ల	సుమారు 900 ఘ. మీ. మారుజాతి కలప జాతి మరియు లాగు వారిగా.
గుర్తు తెలియు సామిల్లు రాజమండ్రి.	5—5—75 12—5—75 19—5—75 మరియు 26—5—75 గం. 9—00 ల.	మారు జాతి కోత పెట్టిన కర్ర వారము సుమారు 200 ఘ. మీ. జాతి మరియు లాగు వారిగా.
	6—5—75 మరియు 20—5—75 గం. 11—00ల.	మారుజాతి గంధ కోత కర్ర సుమారు 125 ఘ. మీ.
	20—5—75 గం. 11—00ల	26—5—75 నుండి 28—5—75 వరకు చిత్రపాట తీసుకొను పాట్కు. సుమారు రోజుకు 40—50 పస్తాలు.

ఇతర వివరములు, షరతులు జిల్లా పారెస్ట్ ఆఫీసరు సామిల్లు డివిజన్, రాజమండ్రి నుండి పొందవచ్చును.

(సం) సి. సుబ్బారావు,
జిల్లా అటవీ శాఖాధికారి,
సామిల్లు డివిజన్ రాజమండ్రి.

DIPR No. 532-Advt-75

లేఖలు

జూనియర్ కళాకారులు

ఆర్యా ! చోట్టు విలువచేసే మరచలన చిత్రాలు పొరుగు రాష్ట్రాలలో నిర్మించుచున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వంవారు ప్రతి సంవత్సరం రాష్ట్రంలోనే సినిమా పరిశ్రమను స్థిరపరచాలని నిత్య ప్రయత్నాలు చేస్తున్నారు. కాని పరిశ్రమ ముందంజ వేయుకున్నది.

హైదరాబాదులో కూడా కొన్ని స్టూడియోలున్నాయి. ఇందులో శ్రీ సారథి స్టూడియోలకటే. దీనిలో కూడా నిర్మించుటకు చిత్రాలులేక స్టూడియోవారు వారిని నమ్ముకొనియున్న సిబ్బంది దాదా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పుడు ప్రతి సన్నివేశపు చేయటికి తగినట్లుగా ఫైలాగు జూనియర్ ఆర్టిస్టులు. వీరిది ఒకయూనియనును. స్టోటోలు వగైరా సహకారములు తెలిపే ఆఫీసు ఉన్నది. మరియు జనాన్ని సన్నయిచేసే కాంట్రాక్టర్లు మొదలగువారున్నారు. ఇందరు పైన కూడా నిర్మాతలు, దర్శకులు పాత అలవాటు ప్రకారం జూనియర్లను పంచాయితీ నుంచి తెప్పించుకుంటున్నారు.

ఇలా చేయడంవల్ల నిర్మాతలకు డబ్బు ప్రయాస డబ్బు కల్గిస్తున్నది.

ఇక్కడి జూనియర్లందరికీ పనిలేకుండా అగుచున్నది. రాజధానిలో కొట్టగొట్టి సినీపరిశ్రమ ఉండని అందుకు అవసరమైన కళాకారులు ఉన్నారని వీరు కూడా అభివృద్ధికి రావాలి ప్రభుత్వం, నిర్మాతలు, దర్శకులు గుర్తించాలి. ప్రభుత్వంవారు ఉన్న పాత స్టూడియోలూ పురుద్ధరణకు సహాయం చేసి రాష్ట్రంలో ఎక్కువ చిత్రాలు నిర్మించుటకు నిర్మాతకు ప్రభుత్వంవారు ధారుమాలంలో సహాయపడినట్లుగా దర్శకులకు గూడ కొంతభాగము దక్కు సహాయపడిన పక్షమున్నే, జూనియర్ కళాకారులకు తగినట్లుగా ప్రోత్సహించు తద్వారా పరిశ్రమ చిత్ర రంగం వృద్ధిచెంది రాష్ట్రానికి లాభాలు గడించి పెట్టగలదు.

ఎమ్. రంగస్వామి, జూనియర్ సినీ ఆర్టిస్టు సభ్యుడు, 8—3—322—3, అమీర్‌పేట్, హైదరాబాద్—16.

ఆకాశవాణికి అంతరాయం

ఆర్యా ! ఆకాశవాణి హైదరాబాదు కేంద్రముతో ఎల్లప్పుడు విద్యుత్ సరఫరా ఆగిపోవుట వలన ప్రసారములకు అంతరాయము కలుగు చున్నది. కావున ఇప్పటి నుండి అయినా విద్యుత్ సరఫరాను సక్రమపరచి కార్యక్రమాలకు అంతరాయము కలుగకుండా చేయవలెనని కోరుచున్నాను.
—చిలువేరు హరనాథ్, ఇం.నెం.6.3.125 బ్రాహ్మణవీధి, హన్మకొండ, వరంగల్లు జిల్లా.

'ఉమ్మడి కుట్ర'

ఆర్యా ! శ్రీ జయప్రకాష్ నారాయణ చరుపడం యువకాంగ్రెసు పంత వారి పమ్యూనిస్టుల ఉమ్మడి కుట్ర. ప్రత్యక్ష ఫాసిజ్జ్ ప్రయోగపడుతూ సర్వోపరి శ్రీ జయప్రకాష్ నారాయణ ఫాసిస్టు అని ప్రజాస్వామిక వ్యవస్థలో అని యోగిరా విజయం అని, పీఠంలేని నిండలు వేస్తూ అబద్ధాన్ని నిజంగాను నిజాన్ని అబద్ధంగాను మారి ప్రజలను నమ్మించడానికి ప్రభుత్వాన్నంటం విద్యార్థం. యువ్వడం ఏవాడో ముగిసిన అంతరంగిక భద్రతాన్ ట్యాన్సి అట్టే వుంచడం కొరకు అన్న లూ ప్రకారం పట్టాన్ని సంఘ వ్యతిరేకులు మీరగానే ప్రజా నాయకుల మీద ప్రజా ఉద్యమాల మీద ఉపయోగించిన యీ ప్రభుత్వమేనా ప్రజాస్వామ్యం గురించి కాకారాలం చేయటం?

సదేంకల్లి సూర్యనారాయణరావు, రాజారావుమోహన్‌రాయ్ రోడ్, రాజమండ్రి—1.

మాడూరిసమస్య

గ్రామపెల్లి కొరత

(10 రు. బహుమతి పొందిన లేఖ)

మా వూరికి వైద్యశాలలేక చక్కడివారు అనారోగ్యం వచ్చినప్పుడు 5, 6 మైళ్ళు నడిచి వెళ్ళవలసి వస్తోంది.

యం. సత్యనారాయణ, గ్రామపెల్లి, పెద్దపల్లి తాలూకా, కరీంనగర్ జిల్లా.

పెదబోడుగల్లం సమస్య

2000 జనాభాకల మా వూరికి రాగి నీరు లేదు. ప్రభుత్వం ఏర్పరచిన మాతాలో రాళ్ళు, దుమ్ములూ మాత్రమే ఉన్నాయి. నీటి కొరకు జనం ఒక మైలు దూరం నడవవలసి వస్తోంది.

కొల్లూరి రామకృష్ణారావు, పెదబోడుగల్లపల్లి, పదూరు పంచాయితీ, యలమంచిలి తాలూకా, విశాఖపట్నం.

చినపవని బడికప్పు

మా వూరి ప్రాథమిక పాఠశాలలోనుమారు 200 మంది పిల్లలు చదువుకుంటున్నారు. నలుగురు ఉపాధ్యాయులున్నారు. బడినిండా కప్పుమాత్రం లేదు.

కె. శ్రీనివాసులునాయుడు, చినపవని ఉలవపాడుసమితి, ప్రకాశం జిల్లా.

డాక్టరుకబుర్లు

శిశుసంరక్షణ-ప్రభుత్వ కర్తవ్యం

గడచిన వారంలో శిశు సంరక్షణ గురించి తెలియజేస్తూ, శిశు మరణాలు మనదేశంలో ఏయేరకు ఉన్నదీ, ఇలా ఎక్కువగా శిశు మరణాలు ఉండటం వల్ల కుటుంబానికీ, దేశానికీ జరిగే నష్టం గురించి, కొంత మేరకు వివరంగానే వ్రాశానుకొంటాను. అయితే నేను గత 10—15 వారాలుగా వ్రాస్తున్న "కుర్చీ"లో (పోనీ ఒక విధంగా కథా కాలక్షేపం అంటే మంచిదేనేమో!) ఆరోగ్య సౌకర్యాలు గురించి సాధారణంగా అందరూ తెలుసుకోవలసిన విషయాలను ప

పత్రికల సహకారం: కృష్ణా జిల్లా కలెక్టరు విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 27: ప్రజాస్వామిక వ్యవస్థలో పత్రికలేఖరులకు గొప్పబాధ్యత వున్నదని, వివిధ సాంఘిక చర్యలు సత్ఫలంగా, విజయవంతంగా అమలు జరగడానికి వారు నిర్మాణాత్మకమైన విమర్శలు చేయాలని నిన్న కృష్ణాజిల్లా కలెక్టరు బదలీ బాధ్యతలు స్వీకరించిన శ్రీ సంతానం పేర్కొన్నారు.

నిన్న సాయంత్రం విజయవాడలోని విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ, జిల్లా పరిపాలనా యంత్రాంగానికి పత్రికలు పూర్తి సహకారం విస్తరించగలని ఆశిస్తున్నామని అయన వెల్లడించారు.

కలెక్టర్ పదవినుంచి తప్పుకుంటున్న శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ అందరుమంచి విలేకరులు అభినందనలు ఒకచోట్లా లేవు కృషిలో అప్పుడప్పుడు పొరపాటులు సంభవించి పత్రికలకు కృతజ్ఞత తెలిపారు.

ప్రజలకు, ముఖ్యంగా అతిత వర్గాలకు, అంకితభావంతో శ్రీ వేణుగోపాల్ చేసిన సేవలను శ్రీయుతులు వి. వి. నరసింహారావు (ఆంధ్రపత్రిక సహాయ సంపాదకుడు), ఎ. వి. శ్రీనివాస్ ప్రస్తుతించారు.

శ్రీ టి. ఎన్. రామకృష్ణ ప్రధాన అధికారిలక్ష్యరికి స్వాగతం పలికారు. శ్రీ కూచి గోపాలకృష్ణ వందన సమర్పణ చేశారు.

పోర్చుగల్ ఎన్నికల్లో కమ్యూనిస్టుల ఓటమి

లిస్బన్, ఏప్రిల్ 27: పోర్చుగల్‌లో జరిగిన ఎన్నికలలో సైనిక ప్రభుత్వాన్ని గట్టిగా బలపరిచి, ప్రస్తుత సైనిక ప్రభుత్వంలో అనేక కీలక పదవులను లక్షమించు కున్న కమ్యూనిస్టు పార్టీ ఘోరపరాజయం పొందింది. 274 మంది సభ్యులు గల రాజ్యాంగసభలో జరిగిన ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీకి 25 స్థానాలు మాత్రమే లభించాయి. సోషలిస్టు పార్టీకి 88 స్థానాలు, సోషల్ డెమొక్రాటిక్ పార్టీకి 53 స్థానాలు లభించాయి.

సోషలిస్టు పార్టీ నాయకుడు డా. మారియో సోరేస్ మాట్లాడుతూ, తమ పార్టీ కమ్యూనిస్టు పార్టీలో పాటు కలుపుకుని దుష్ప్రచారం చేయుగలదని మాకుగా తెలిపారు.

రాజ్యాంగ శాసనసభకు జరిగిన ఎన్నికలలో అత్యధిక వార్తలు అందేటప్పటికి 90 శాతం వోట్లు లెక్కపెట్టారు.

ఇప్పుడు జరిగిన ఎన్నికలు అధికార సైనిక ప్రభుత్వానికి ఘన విజయమని డా. సోర్స్ అన్నారు. తాము ప్రభుత్వానికి సోర్స్ అన్నారు. తాము ప్రభుత్వానికి పూర్తి మద్దతు యిస్తామని అయన అన్నారు.

అధ్యక్షు పాలన పద్ధతి ప్రభుత్వం ఏర్పాటు కోసరం ఒక రాజ్యాంగాన్ని తయారు చేయటానికి యిప్పుడు పోర్చుగల్‌లో ఎన్నికలు జరిగాయి. అయితే యీ ఎన్నికలు అంతగా ప్రాధాన్యం పొందలేని సైనిక ప్రభుత్వ నాయకులు యిదివరకే మాకుగా చెప్పారు. సైనిక ప్రభుత్వమే ఒక అధ్యక్షుడిని నియమిస్తుందనీ, రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలను నిర్ణయిస్తుందనీ అధికారాన్ని మరో 5 సంవత్సరాలు చలాయిస్తుందనీ వారు స్పష్టం చేసివున్నారు.

మంత్రి చొక్కారావు మద్రాసు రాక

మద్రాసు, ఏప్రిల్ 27: రవాణామంత్రి శ్రీ చొక్కారావు హైదరాబాదు నుంచి విమానం మీద మద్రాసుకి వచ్చారు. అంతర్ రాష్ట్ర రవాణా సమస్యల పై తమిళనాడు ప్రభుత్వంతో సమాలోచనలు జరుపుతారు. అదేవిధంగా రవాణా మంత్రి శ్రీ ఎన్. రామచంద్రన్ విమానాశ్రయంలో అయనకు స్వాగతం చెప్పారు.

—:o:—

ఆదిలాబాద్, ఏప్రిల్ 27: ఆదిలాబాద్ మండలంలో ఉన్న నీలాగాంది గ్రామంలో ఇటీవల నిజామాబాదు నుంచి ఆదిలాబాదుకు వచ్చిన రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు ముందు కెళ్లి బ్రద్దలై రోడ్డు వంతెనకు ఢీకొట్టిన ఫలితంగా నలుగురు గాయపడ్డారు.

ఆగస్టు నుంచి రాష్ట్రంలో టెలివిజన్ కార్యక్రమాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: హైదరాబాద్, ఢిల్లీ, మద్రాస్‌లో గల ఆకాశవాణి చెందిన ప్రధానమైన కార్యక్రమాలను రూపొందించే కేంద్రాలు టెలివిజన్ కార్యక్రమాలకు తమ మద్దతు నిస్తాయి. ఈ కార్యక్రమాలు ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి ఉపగ్రహం ద్వారా 2400 గ్రామాలకు ప్రసారం చేయబడతాయి.

ఆంధ్రప్రదేశ్, బీహార్, కర్ణాటక, మధ్య ప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్ రాష్ట్రాలలోని గ్రామాల సముదాయాలకు 2400 ప్రత్యక్ష టెలివిజన్‌లు సరఫరా చేయబడుతున్నాయి. భవి ఉపగ్రహం నుంచి నేరుగా కార్యక్రమాలను స్వీకరిస్తాయి.

అహ్మదాబాద్, ఢిల్లీ నగరాలలో భారత రోదసీ పరిశోధనా సంస్థ నిర్మించిన రెండు కేంద్రాల నుంచి ఈ కార్యక్రమాలు ఉపగ్రహానికి ప్రసరింపబడతాయి.

—:o:—

ఈ ఏడాది 46 లక్షల టన్నుల చక్కెరఉత్పత్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: దేశంలో ఈ ఏడాది 46 లక్షల టన్నులకు పైగా చక్కెర ఉత్పత్తి కావచ్చు. ఇంతకుముందు ఏ సంవత్సరంలోనూ ఇంత అధికంగా చక్కెర ఉత్పత్తి కాలేదు. 1973—74 సంవత్సరంలో 39.5 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి అయింది.

అపోర శాఖ కార్యదర్శి, చక్కెర పరిశ్రమ అభివృద్ధి మండలి అధ్యక్షుడు అయిన శ్రీ బి. సి. ఎల్. జోషేజా అభివృద్ధిమండలి 33వ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ ఈ విషయం చెప్పారు

గత సంవత్సరం 229 చక్కెర ఫ్యాక్టరీలు పనిచేయగా ఈ సీజనులో 245 ఫ్యాక్టరీలు పని చేశాయనీ, ఈ సీజనులో ఏప్రిల్ 15 నాటికి సుమారు 42 16 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి కాగా, గత సంవత్సరం ఇదే కాలంలో 34.13 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి అయిందనీ, భవి గత సంవత్సరం ఉత్పత్తి కంటే 8 లక్షల టన్నులు అధికమనీ అయన వివరించారు. ఒక్క మహారాష్ట్రలోనే చక్కెర ఉత్పత్తి నాలుగు లక్షల టన్నుల మేరకు పెరిగిందన్నారు.

ఎగుమతుల విషయం ప్రస్తావించి దేశంలో సరుకైన అవసరాలు తీరుస్తూ, 1975లో వీలైనంత ఎక్కువగా చక్కెర ఎగుమతి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని శ్రీ జోషేజా తెలిపారు. 1974లో 5 లక్షల టన్నుల చక్కెర ఎగుమతి చేయ

(మిగతా 2 వ కాలంలో)

కొల్హాపూర్ యూనివర్శిటీ విద్యార్థుల ప్రదర్శనలు

కొల్హాపూర్, ఏప్రిల్ 27: కొల్హాపూర్‌లో నవాతి విశ్వవిద్యాలయం ప్రిడిగ్రీ స్టైడ్ ప్రాథమిక పరీక్షలు ఏప్రిల్ 29 నుంచి యుద్ధప్రకారం జరుగుతాయని కొల్హాపూర్‌లో అధికారవర్గాల వారు చెప్పారు.

విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ పి. జి. పాటిల్, కళాశాలల ప్రిన్సిపాల్స్, ప్రొఫెసర్స్‌లో జరిపిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కొల్హాపూర్‌లో ప్రిడిగ్రీ స్టైడ్ ప్రాక్టికల్ పరీక్షలను విద్యార్థి ప్రదర్శకులు భగ్నం చేసిన దరిమిలా నేటి ఈ సమావేశం జరిగింది.

యూనివర్శిటీ సిండికేట్ రేపు సమావేశమై నేడు అంతరాయం కలిగిన ప్రాక్టికల్ పరీక్షలు మళ్లీ జరపాలా ? వద్దా ? అన్న విషయం నిర్ణయిస్తుంది.

పరీక్షలు వాయిదా వేయాలని కోరుతూ విద్యార్థులు ప్రదర్శనలు జరుపుతున్నారు.

3 వేలమంది విద్యార్థులు రిజిస్టర్ శ్రీమతి ఉషాఇతాపె కారును ఘెరావో చేయడానికి ప్రయత్నించారు కాని పోలీసులు బాష్పం చేసుకొని ఆ ప్రయత్నం భగ్నం చేశారు. విద్యార్థులు విశ్వవిద్యాలయం కాంటీన్ ధ్వంసం చేసి, ఫర్నిచరు, కిటికీలఅద్దాలు పగలగొట్టారు.

—:o:—

బంగారుగాజుల కోసం బాలిక హత్య

భీమవరం, ఏప్రిల్ 27: ఆకివీడు గ్రామానికి చెందిన గొంట్ల బాలయ్య కుమార్తె లక్ష్మి తల్లాయారు హత్యకావింపబడింది. అబాలిక వయస్సు 9 సంవత్సరాల పంచర్ల సత్యనారాయణ (పైలరు) ఈ హత్య చేశాడని తెలుస్తున్నది. బాలిక వయస్సు ఉప్పు పేరులో 24 వ తేదిన దొరికింది పోలీసు ఇన్స్పెక్టరు తాలూకా ఎస్‌పార్టి దర్యాప్తు చేస్తున్నారు.

చిరుతిండి పెడతానని చెప్పి ఆ బాలికను తనలో ఆలపాడు రమ్మని సత్యనారాయణ తీసుకువెళ్లాడట. చేతి బంగారు గాజులు తీసుకుని గొంతు నులిపి చంపి ఉప్పు పేరులో పడేశాడని చెప్పబడుతోంది

బాలిక కనపడుట లేదని తండ్రి ఫిర్యాదు చేశాడు. గాజులు నేరస్తుని యింట దాచబడినాయి అతనిని అరెస్టు చేశారు. దర్యాప్తు సాగులోంది బాలయ్య యింటి అరుగు పై సత్యనారాయణ పైలరింగ్ చేసాడు.

గుజరాత్ ఎన్నికల ప్రచారానికి జయప్రకాశ్ విముఖత

పాట్నా, ఏప్రిల్ 27: గుజరాత్‌లో ఎన్నికల ప్రచారంలో తాను పాలుపంచుకోబోవటం లేదని శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ నిన్న భద్రత స్పష్టం చేశారు.

అయితే తాను ఎన్నికలు అప్పుడు జరుగుతాయని ఆశించినట్లు తెలిపారు.

గుజరాత్‌లో మాకు ఎన్నికల ప్రచారం జరుగుతుందా ? అని కొందరు విలేకరులు ప్రశ్నించగా "మీరు అక్కడ ఎన్నికలు జరుగుతాయని ఆశిస్తున్నారు" అని ప్రశ్నించారు.

"ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగాలని నేను కోరుకుంటాను. ప్రజాస్వామ్యం పోయి ఎక్కడో ఒక చోట ప్రజలు గెలుస్తున్నారు" అని కూడా అయన అన్నారు.

ప్రస్తుతానికి తాను గుజరాత్ వెళ్లకుండానే ఉండేవారమని, కాని యువరాజు మహారాజు పద్ధతిలో రాష్ట్రపతిని తన పదవి నుంచి తప్పించి ఆర్థికస్థితిని పరిస్కరించబోయేది శ్రీ జయప్రకాశ్ చెప్పారు.

SISTA'S-MICO-3072 TL

ఇంధన పొదుపు!



ఒక్క మైకో సర్వీసు కేంద్రాలు మాత్రమే మీ ఫ్యూయల్ ఇంజక్షన్ పంపును జాగ్రత్తగా చూచుటకు వలయు సాధనాలతో ఏర్పాటైనాయి. అసలైన మైకో విడిభాగాలు, బెరింగ్ వాల్వులు, నోజిల్‌లు మరియు ఫిల్టర్ ఇన్సర్ట్‌లు. తక్షణ అజమాయిషీ నిమిత్తం నిపుణులైన మైకో సుశిక్షితులైన టెక్నీషియన్లు మీ ఫ్యూయల్ ఇంజక్షన్ పంపునుంచి అధిక ప్రయోజనం పొందండి.

MICO
LICENCE BOSCH

అనుమతింపబడిన విక్రేత :
శ్రీ దుర్గా డీసిల్ హౌస్
గోపాల్ రెడ్డి రోడ్, గుణ్ణర్ పేట,
విజయవాడ 520 002 8

ధ్యానానికి మహావీరుడిచ్చిన ప్రాధాన్యం: ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: బాధలను, కష్టాలను అధిగమించడంలో మనం నిజంగా సాధించేందుకు ధ్యానం అత్యవసరమని మహావీరుడు ఉద్బోధించాడని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు చెప్పారు.

మహావీర జయంతి పేరుతో రూపొందించిన బహుమతులు జారీలు ఉద్యానం ధ్యానానికి, ఆత్మావలోకనానికి ప్రజలను ఉతే జితం చేయుగలదని, శాంతి, సామరస్యాలకు దోహదం చేయుగలదని ఆశిస్తున్నానని ఆమె ఒక సందేశంలో పేర్కొన్నారు.

సర్వమాన మహావీరుడి 2500వ నిర్వాణ మహోత్సవ సందర్భంగా ఢిల్లీలో ఈ ఉద్యానం నిర్మాణానికి శంకుస్థాపన శ్రీ జెతి నేడు ప్రారంభోత్సవం చేశారు.

జైనకళ సంస్కృతి: బ్రహ్మానంద రెడ్డి ప్రశంస

భారతదేశపు తాత్త్విక దృక్పథానికి, సాహిత్యానికి జైనకళ, సంస్కృతి చేసిన దోహదాన్ని దేశీయాంగ మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడు ప్రశంసించారు.

జైనకళ, శిల్పకళకు సంబంధించిన ఛాయా చిత్రాల ప్రదర్శనను అయన నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఆసియాఅభివృద్ధిబ్యాంకులో చైనాకు సభ్యత్వం: సుబ్రహ్మణ్యం సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: ఆసియా అభివృద్ధి బ్యాంకులో చైనా, ఇంకా యూరప్ ఖండంలోని యితర దేశాలూ సభ్యత్వం పొందాలని భారత ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మొన్న మనీలాలో యూబ్యాంకు వార్షిక సమావేశంలో చెప్పారు.

చైనా సభ్యత్వం అనేది చాలా ముఖ్యం అనీ, ఆసియా అభివృద్ధి బ్యాంకులో దాని ప్రవేశానికి వీలు కలుగకపోతే ఎట్టి సమస్యల ప్రక్రియనయినా సరే తాము బలపరుస్తామని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

మొన్న శ్రీ సుబ్రహ్మణ్యం చేసిన ఆ ప్రసంగం నిన్న భక్కడ ఆశ్చర్య అయింది. చైనా, ఆసియా, ఎసిఫిక్ ప్రాంత ఆర్థిక సాంఘిక వ్యవహారాల కమిషన్‌తో సాన్నిహిత్యమున్నది కాని, ఆసియా అభివృద్ధి బ్యాంకులో మాత్రం ఇంకా సభ్యత్వం లేదు.

1974లో బ్యాంకు అప్పులివ్వటానికి సంబంధించిన రికార్డును శ్రీ సుబ్రహ్మణ్యం ప్రశంసించారు.

ప్రత్యేక నిధి అప్పులు — స్పెషల్‌ఫండ్ లోన్ — నిబంధనలు సడలించబడటం కూడా హర్షదాయకమన్నారు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వటంకూడా హర్షదాయకమన్నారు.

అయితే 1975 లో బ్యాంకు పరిపాలనా నిర్వహణ వ్యయాలలో 29 శాతం పెరుగుదల పట్ల అందోళన వెలిబుచ్చి, వాటి చేసిన పరి దాలనను పూర్తి ఫలితం, విలువ పొందేట్లు చూడటం అవసరం అన్నారు.

జె. పి. ఉద్యమం: విద్యార్థి పరిషత్ మద్దతు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

